## రూ.2,16,000లకు పలికిన సబ్జీ మండి గంగపుత్ర సంఘం వినాయక లడ్డు



హైదరాబాదు, సెప్టెంబరు18(కెరటం ప్రతినిధి)
సబ్జీ మండి లోని గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలంపాటలో కుడుముల రాకేష్ గారు %=౦% 216000లకు లడ్డును సొంతం చేసుకున్నారు గంగపుత్ర సంఘం అధ్యక్షులు అనందేశి విజయ్ కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణు బాబు, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా వినయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి ఎంకర్ల లవన్ గణేషు ఉత్సవ సమితి, గంగపుత్ర సంఘం సభ్యులు కుడుముల రాకేష్ కి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. గత ఐదు సంవత్సరాల నుండి ఈ గణేష్ లడ్డుని కైవసం చేసుకోవడం జరిగింది.


## ఢిల్లీకి గులాంగిరి చేయడం కోసమే రాజీవ్ విగ్రహ ఏర్పాటు

### బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు



కొత్తగూడెం, సెప్టెంబరు18(కెరటం ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటం తెలంగాణ తల్లిని అవమానించడమేనని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సూచనలతో రేవంత్ ప్రభుత్వం తీరుకు నిరసనగా పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమనేత, మాజీ సీఎం కేసీఆర్ గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతాన్ని తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించారు. కానీ రాజీవ్ విగ్రహ ఏర్పాటు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అని అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణలో ఎక్కడ ఏర్పాటు చేసిన తమకు అభ్యంతరం లేదని, మాజీ ప్రధానిగా ఆయన్ని గౌరవిస్తామని, ఢిల్లీ పెద్దల మెప్పు కోసం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం స్థలం రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తు రేవంత్ ఇలాంటి చిల్లర వేషాలు వేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజం ఇలాంటి చర్యలను హర్షించదన్నారు. రాబోయే రోజుల్లో అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఖచ్చితంగా ప్రతిష్టించి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావుతో పాటు, మాజీ ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్, టీ టైప్స్ మునీర్, బద్రు, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా రామకోటి, తరాల దాము, శ్రీనివాస్, హేమచంద్రపురం శ్రీకాంత్ నాయక్, పొదిలి వెంకటాచలం, ఎర్రబాడు శ్రీను, సంజయ్ నగర్ రసూల్, చిర్రా వెంకన్న, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తుంపిరి ప్రసాద్, అజ్మీర విజయ్, సీతారాం పురం బద్రు, బాలు, కొత్తూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు మండలంలో రాబోయే ఎల్విపిఇఐ ద్వితీయ శ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రానికి మద్దతునిస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్



హైదరాబాద్, సెప్టెంబర్18(కెరటం ప్రతినిధి)
తెలంగాణా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) పెట్టబోయే ద్వితీయశ్రేణి స్థాయి నేత్ర సంరక్షణా కేంద్రంలోని ఔట్ పేషంట్ సౌకర్యానికి అరబిందో ఫార్మా లిమిటెడ్ దాతృత్వ విభాగమయిన అరబిందో ఫార్మా ఫౌండేషన్ మద్దతును ప్రకటించింది. అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఎం మదన్ మోహన్ రెడ్డి ఎల్విపిఇఐ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్, ఎల్విపిఇఐ స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావుకు అరబిందో ఫౌండేషన్ సిఎస్ఆర్ అధిపతి సదానంద రెడ్డి, ఎల్విపిఇఐ నెట్వర్క్ అసోసియేట్ డైరెక్టర్ %-% న్యూ ప్రాజెక్ట్స్ రాజశేఖర్ సమక్షంలో చెక్కును అందజేసారు. “అంధత్వం, దృష్టిహానిని నివారించడంలో విస్తృత, అధికతర ప్రభావంకోసం అరబిందో ఫార్మా ఫౌండేషన్ అండ్ ఎల్విపిఇఐ తమ భాగస్వామ్యాన్ని విస్తరించడంపట్ల నేను సంతోషిస్తున్నాను,” అన్నారు. కె నిత్యానంద రెడ్డి, ఉపాధ్యక్షులు, మేనేజింగ్ డైరెక్టర్, అరబిందో ఫార్మా లిమిటెడ్ మరియు డైరెక్టర్, అరబిందో ఫార్మా ఫౌండేషన్. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో ఒక ఎకరం ప్రాంగణంలో పెట్టబోయే నూతన 20,000 చదరపు అడుగుల ద్వితీయశ్రేణి నేత్ర సంరక్షణా కేంద్రంలో ఔట్ పేషంట్ సౌకర్యం ఒక భాగంగా ఉంటుంది. ఇది 300ం బలమైన ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భాగంగా ఉంటుంది. ఆధునిక పరికరాలు మరియు సుశిక్షితులైన ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా సిబ్బంది కలిగిన ఈ కేంద్రం శ్రేష్టతను ధర్మబద్ధతతో సమన్వయపరుస్తూ ఈ ప్రాంతంలో నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఈ ప్రాంతానికి ఎల్విపిఇఐ %-% నాణ్యత గల సరసమైన సంరక్షణను తీసుకువస్తుంది. ఎల్విపిఇఐ స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు తన ప్రశంసను వ్యక్తం చేస్తూ, “నివారించగల అంధత్వాన్ని నిర్మూలించడంలో శ్రేష్టతను ధర్మబద్ధతతో సమన్వయపరచడానికి మేము చేస్తున్న కృషిలో ఎల్విపిఇఐతో భాగస్వాములవడానికి వారు చూపిన ఉదారత, ఆసక్తికి శ్రీ నిత్యానంద రెడ్డికి నేను ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను,” అన్నారు.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ: 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం. ఎల్విపిఇఐ అనేక ప్రపంచ, జాతీయ సంస్థలతో కూడా క్రియాశీలక భాగస్వామ్యంలో పనిచేస్తున్నది. ఎల్విపిఇఐ డాక్టర్లు, శాస్త్రవేత్తలు నేత్ర పరిశోధనలో అత్యాధునికీకరణ దిశలో కృషి చేస్తున్నారు. మరింత సమాచారానికి సంస్థ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎల్విపిఈఐ.ఓఆర్జిని సందర్శించండి.

అరబిందో ఫార్మా: అరబిందో ఫార్మా ఫౌండేషన్ అరబిందో ఫార్మా లిమిటెడ్ దాతృత్వ, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) విభాగం. ఇది తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం ద్వారా దేశ సామాజిక, ఆర్థిక ప్రగతికొరకు కృషి చేస్తున్నది. వివిధ ప్రదేశాలలో విస్తరించి ఉన్న తన నిపుణుల బృందాల ద్వారా నేరుగా సామాజిక ప్రాజెక్ట్‌ను నడపడంతో పాటు, ఫౌండేషన్ ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించే ప్రజా విధానాలకు మద్దతు ఇవ్వడానికి సాంఘిక సమూహాలతో సహకరి ంచడం ద్వారా సామాజిక కార్యక్రమాలను కూడా చేపడుతున్నది. అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారం అందించిన కొన్ని ముఖ్యమైన రంగాలలో విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, అట్టడుగు వర్గాలు, వికలాంగులకు ప్రయోజనం చేకూర్చే సామాజిక అభ్యున్నతి కార్యక్రమాలు ఉన్నాయి.

# బిజేపి నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి



- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు
- పాల్వంచ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిజేపి నాయకుల దిష్టిబొమ్మ దహనం



కొత్తగూడెం, సెప్టెంబరు18(కెరటం ప్రతినిధి)
బిజెపి నాయకులు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, రాహుల్ గాంధీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. బుధవారం సాయంత్రం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నందు రాహుల్ గాంధీ పై అనుచిత వాక్యలు చేసిన బీజెపి, శివసేన షిండే వర్గం పార్లమెంట్ సభ్యులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పాల్వంచ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం బీజేపీ నాయకుల దిష్టి బొమ్మ దహనం చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, జిల్లా ఐన్డియూసి అధ్యక్షులు ఎస్.ఏ జలీల్, ఎల్.డి.ఎం. కోర్డినేటర్ బద్ది కిషోర్, భువన సుందర్ రెడ్డి , సాదం రామకృష్ణ, కట్టా సోమయ్య, చింతా నాగరాజు, దొప్పలపూడి సురేష్, బి.ఎన్. చారి, లోకల్ స్టార్ దస్తగిరి, దేవీలాల్, కిలారు నాగ మల్లేశ్వర రావు, అబ్దుల్లా, రాము నాయక్, గౌస్, ఎస్.కె చాంద్, సాంబయ్య, ఓలపల్లి రాంబాబు, వీరమల్ల గణేష్, సుమన్, హుస్సేన్ నాయక్, లింగ్యా నాయక్, ఎన్.ఎస్.యూ.ఐ భార్గవ్, ఇజ్జగాని రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి సీతారాం ఏచూరి చేసిన సేవలు విశేషమైనవి





- **ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ**

కొత్తగూడెం, సెప్టెంబరు18(కెరటం ప్రతినిధి)

ఎస్ఎఫ్ఐ అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా కొత్తగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీతారాం ఏచూరీ సంస్మరణ సభను ఆ కళాశాల ఎస్ఎఫ్ఐ యూనిట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ గొప్ప అఖిల భారత రాజకీయ వేత్త, విద్యార్థి నాయకుడు, ఆర్థికవేత్త, రచయిత అయినటువంటి సీతారాం ఏచూరీ ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు తాను యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికలలో మూడు సార్లు గెలుపొందడం జరిగిందన్నారు. విద్యార్థుల హక్కులు, యూనివర్సిటీ సమస్యల మీద ఎన్నో పోరాటాలు నిర్వహించారు. అంతే కాకుండా తాను సిబిఎస్ఈ పరీక్షలలో దేశంలోనే మొదటి ర్యాంకు సాధించారన్నారు. అలాగే యూనివర్సిటీలో తాను ఎంఎ అర్థశాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఎమర్జెన్సీ కాలంలో ఎన్నికలలో ఓడిపోయిన అప్పటి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జె ఎన్ యు కి ఛాన్సలర్ గా ఉండటం ఏంటి అని ప్రశ్నించి రాజీనామా చేయించిన మాస్ లీడర్ అని అన్నారు. సీతారాం ఏచూరీ విద్యార్థిగా ఉన్నప్పుడు విద్యార్థుల సమస్యలపై అలాగే తాను అఖిల భారత రాజకీయాల్లో ఉన్నప్పుడు రైతులు, కార్మికుల సమస్యలపై ఎన్నో పోరాటాలు నిర్వహించడన్నారు. దేశ రాజకీయాల్లో మతోన్మాద బీజేపీ కి వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ ఏర్పడటంలో సీతారాం ఏచూరీ ఎంతో క్రియాశీలక పాత్ర పోషించాడన్నారు. సీతారాం ఏచూరీ సనాతన బ్రాహ్మణ కుటుంబం పుట్టినప్పటికీ అట్టడుగు వర్గాల ప్రజల కోసం పాటుబడ్డారు. చివరికి తాను చనిపోయినా కూడా తన భౌతికకాయాన్ని విద్యార్థుల బోధన, రీసెర్చ్ నిమిత్తం మెడికల్ కళాశాలకు డొనేట్ చేశారన్నారు. ఇప్పటి విద్యార్థులు సీతారాం ఏచూరీ ఎంచుకున్న మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలు, లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై పోరాడాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు మందా చరణ్ , కళాశాల యూనిట్ కమిటీ సభ్యురాలు ప్రవచన, రోహిణి, సాయి సంజన పాల్గొన్నారు.

# గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మను కలిసిన కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్




హైదరాబాద్, సెప్టెంబర్18(కెరటం ప్రతినిధి)

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో కజకిస్తాన్ గౌరవ కాన్సుల్‌గా ఉన్న డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ను హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశం అలీ ఖాన్ ఇటీవల కజకిస్తాన్ రాజధాని అస్తానా అధికారిక పర్యటన అనంతరం జరిగింది. అస్తానాలో జరిగిన చర్చలను గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా అస్తానా అంతర్జాతీయ విమానాశ్రయ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ యూసఫ్ అల్‌జావ్దెర్, కజకిస్తాన్ రిపబ్లిక్ రవాణా విభాగ ఉప మంత్రి హిజ్ ఎక్స్‌లెన్సీ తల్గత్ లాస్తాయెవ్‌లతో చర్చలు జరిపారు. హైదరాబాద్ - అస్తానా మధ్య విమాన సర్వీసులు ప్రారంభించే అవకాశాలపై ఈ చర్చలు జరిగాయి. కజకిస్తాన్ అధికారులు ఈ విమాన సర్వీసులు ప్రారంభించడానికి ఆసక్తిగా ఉన్నారు. ఈ ఏడాది చివరలో హైదరాబాద్‌కు రానున్నట్లు తెలిపారు. జీఎంఆర్ విమానాశ్రయ అధికారులు, భారతీయ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో భేటీ చేసేందుకు ఈ పర్యటన ఉద్దేశించబడింది. కజకిస్తాన్ టూరిజం నేషనల్ కంపెనీ జేఎస్సీ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ కైరాత్ సద్వకసోవ్‌తో జరిగిన సమావేశాన్ని కూడా వివరించారు. భారతదేశం, కజకిస్తాన్ మధ్య టూరిజాన్ని ప్రోత్సహించడానికి గల అవకాశాలను చర్చించారు. హైదరాబాద్‌లో కజకిస్తాన్ కాన్సులేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రమోషన్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నారు. తద్వారా రెండు దేశాల మధ్య పర్యాటక సంబంధాలను బలోపేతం చేయడానికి సద్వాకాసోవ్ 2024 నవంబర్, డిసెంబర్ నెలలో హైదరాబాద్ సందర్శించనున్నారు. దీనివల్ల రెండు దేశాల మధ్య పర్యాటక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు. కజకిస్తాన్ రిపబ్లిక్ వాణిజ్య, ఇంటిగ్రేషన్ ఉప మంత్రి హిజ్ ఎక్స్‌లెన్సీ కైరాత్ టోరెబాయెవ్‌తో తన సమావేశాన్ని వివరించారు. ఈ చర్చలలో భారత్, కజకిస్తాన్ మధ్య ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలలో ప్రధానంగా ఔషధాలు, సమాచార సాంకేతికత రంగాల అభివృద్ధి అవకాశాలపై దృష్టి పెట్టారు. ఈ సమావేశం రవాణా, పర్యాటకం, వాణిజ్యంతో సహా పలు రంగాల్లో పెరుగుతున్న సహకారం, మెరుగైన ద్వైపాక్షిక సంబంధాలకు ఉన్న అవకాశాలను తెలియజేసింది.

# కిష్టారం ఓసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

- **కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**



కొత్తగూడెం, సెప్టెంబరు18(కెరటం ప్రతినిధి)

సత్తుపల్లి కిష్టారం ఓసి ఉద్యోగుల పలు సమస్యలపై ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ బాలాజీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావును కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్. కిష్టారం ఓసిలో సరియైన మాన్ పవర్ లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని వివిధ డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ ను సర్దుబాటు చేయాలని కోరారు. ఓసిలో కంపెనీ మిషనరీని కొనుగోలు చేయాలని కోరారు. సర్ఫేస్ క్రషర్ హాల్ రోడ్డును మరమ్మత్తులు చేపించాలని కోరారు. ఉద్యోగుల సౌకర్యార్థం క్యాంటీన్, రెస్ట్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యోగులకు ప్లేడేలు పెంచాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావుపై విషయాలపై సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత తొందరగా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్, రామారావు (ఫిట్ సెక్రటరీ జె. వి. ఆర్. ఓ. సి), నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ జె. వి. ఆర్. - సిహెచ్పి ), మురళి, రమేష్, గోపి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గుడివాడ రామ్ లక్ష్మణ్ మరణం దళిత సమాజానికి తీరని లోటు

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల.రవీందర్**



కొత్తగూడెం, సెప్టెంబరు 18(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ సన్యాసి బస్తీలో నివాసం ఉంటున్న దళిత జాతి ముద్దుబిడ్డ భీష్మ పితామహుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అయినా గుడివాడ.రామ్ లక్ష్మణ్ అనారోగ్య కారణాల రీత్యా అకాల మరణం చెందగా వారి సగృహానికి దళిత సంఘాల నాయకులు చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్ల.పరంజ్యోతి రావు, ఆన్తోటి పాల్, నవతన్, పగిడిపల్లి.శ్రీకాంత్, బడికల. పుష్పలత,గంధం.కల్పన, పి ఎన్ మూర్తి, జట్టి మోహన్, గోర్శము, సైమన్,జీవన్, తదితర దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గెలుపోటములు క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలి

- సింగరేణి ఉద్యోగుల కంపనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు సమావేశంలో జిఎం(పర్సనల్) సెక్యూరిటీ కె.శ్రీనివాస రావు




కొత్తగూడెం, సెప్టెంబరు18(కెరటం ప్రతినిధి)
కార్పోరేట్ ఏరియా సిఈఆర్ క్లబ్ నందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గత 2 రోజులగా జరుగుతున్న కంపనీ స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం(సెక్యూరిటీ) కె.శ్రీనివాస రావు పాల్గొని విజేతలైన క్రీడాకారులను, టీమ్ మేనేజర్లను అభినంధించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి జిఎం(సెక్యూరిటీ) కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతీ ఏడాది క్రీడలను డిపార్ట్మెంట్, ఏరియా, కంపనీ స్థాయి గా నిర్వహించి అనంతరం కోల్ ఇండియా స్థాయి కి క్రీడకారులను ఎంపిక చేస్తున్నది. ఎటువంటి ఖర్చుకు వెనెకడకుండా మన ప్రియతమ సి అండ్ ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించారని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానముగా స్వీకరించాలని, ఓటమి చెందిన టీములు మరింత పట్టుదలతో కృషి చేసి రాబోయే టోర్నమెంట్లలో విజేతలుగా నిలవాలని కోరారు. ఈ క్రీడలు మానసికముగా ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలు కోల్ ఇండియా స్థాయిలోనే కాకుండా జాతీయముగా, అంతర్జాతీయంగా నిర్వహించే పోటీలలో కూడా పాల్గొని మరిన్ని పథకాలను సాధించాలని అన్నారు. సీనియర్ క్రీడాకారులు ఈ క్రీడలలో యువ ఉద్యోగులు కూడా పాల్గొనే లాగా వారిని ఉత్తేజపరచాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడలకు పెద్దపీట వేస్తున్నది అని క్రీడాకారులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని గొప్ప క్రీడాకారులు గా ఎదగాలని కోరారు.
ఈ పోటీలలో పవర్ లిఫ్టింగ్ లో మాన్విత, కార్పొరేట్ స్ట్రాంగ్ ఉమెన్ గా, ఎస్.శ్రీనివాస రెడ్డి, కేటికే6 ఇంక్లెయిన్, భూపాలపల్లి ఏరియా స్ట్రాంగ్ మెన్ గా ఎంపిక అయ్యారు. బెస్ట్ లిఫ్టర్ గా కే.అనిల్ కుమార్, మణుగూరు , బాడీ బిల్డింగ్ లో రామ కృష్ణ, కేజిఎం/కార్పొరేట్ మిస్టర్ సింగరేణిగా ఎంపిక అయ్యారు. విజేతలకు ముఖ్య అతిధి జిఎం(సెక్యూరిటీ) కె.శ్రీనివాస రావు మరియు విశిష్ట అతిధులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో విజయం సాదించిన క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి లో జరిగే బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జిఎం(సెక్యూరిటీ) కె.శ్రీనివాస రావుతో పాటు డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, సీనియర్ పిఓ %౦% స్పోర్ట్స్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్ ఏవి.రమేష్ మరియు 11 ఏరియా ల నుండి వచ్చిన స్పోర్ట్స్ కొ ఆర్డినేటర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- సిబ్బంది కొరత, అవసరాలు దశలవారీగా తీరుస్తాం
- కలెక్టర్ జితేష్ వీ పాటిల్



భద్రాచలం, సెప్టెంబరు18(కెరటం ప్రతినిధి)
ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారితో మర్యాద పూర్వకంగా మెలగాలని కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అన్నారు. బుధవారం ఆయన ఏరియా ఆస్పత్రికిని సందర్శించి వార్డుల్లో కలియ తిరిగారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో ఉన్న ఏరియాఆస్పత్రికి మూడు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున రోగులు వస్తుంటారని, వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులంటే దేవుళ్లతో సమానం అని, రోగుల పట్ల నిర్లక్ష్య దోరణి ప్రదర్శించకుండా స్నేహపూర్వకంగా, మర్యాదగా మెలగాలని చెప్పారు. ఈ సందర్భంగా సిబ్బంది కొరత, తదితరలాపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ అడగా, ఇప్పటికే ఇద్దరు గైనకాలజిస్టులు, మత్తు డాక్టర్ ను నియమించామని, మరి కొంతమంది వైద్యులతో పాటు సిబ్బంది కొరత ఉన్నందున దశలవారీగా నియమిస్తామని చెప్పారు. వీటితో పాటు ఇతర అవసరాలు కూడా తన దృష్టిలో ఉన్నాయని, వాటిపై కూడా దృష్టి సారించి త్వరలోనే వాటి ఏర్పాటు కృషి చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు బూర్గంపాడు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి హెల్త్ సెంటర్లో ఉన్న రోగులను పరీక్షించి అందుచున్న వైద్య సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణం ప్రభావం వలన డెంగు మలేరియా విష జ్వరాలు ప్రగులుతున్నందున హెల్త్ సెంటర్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, పనిచేస్తున్న సిబ్బంది 24



గంటలు రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఐటీసీ వారు నిర్మించిన టాయిలెట్లను రోగుల కోసం వినియోగించుకోవాలని, హెల్త్ సెంటర్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం వలన పాములు తేళ్లు సంచరిస్తూ ఉంటాయని అందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే పాములు తేళ్లకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. రోజురోజుకి ఓపి పెరుగుతున్నందున తప్పనిసరిగా రోగుల వివరాలు ఓపి రిజిస్టర్లు నమోదు చేయాలని, జ్వరాల తీవ్రతను బట్టి రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి టెస్టింగ్ పంపించాలని, డెంగ్యూ మలేరియా వ్యాధి నిర్ధారణ అయితే ఆ రోగి వివరాలు తెలుసుకొని ఆ గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా మెడికల్ క్యాంపు పెట్టి రక్త పరీక్షలు చేసి సరిపడా మందులు అందజేయాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది యొక్క పనితీరు చాలా బాగుందని, ఇదే విధంగా సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సమన్వయ అధికారి రవిబాబు, బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకుడు ముక్తేశ్వరరావు , వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.

# అవినీతి, అక్రమాలకు సింగరేణిలో స్థానం లేదు

- అవినీతి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి
- అన్ ఫిట్ చేయిస్తామని అక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇస్తే 10 వేల నజరానా
- నాణ్యత పాటించని అధికారులు, కాంట్రాక్టర్లు, ఏజెన్సీలపై కూడా కఠిన చర్యలు
- విజిలెన్స్ విభాగంపై సమీక్షలో సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ స్పష్టీకరణ



సింగరేణి భవన్, సెప్టెంబరు 18(కెరటం ప్రతినిధి)
సింగరేణి సంస్థ పూర్తి పారదర్శకంగా, అవినీతి రహితంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు అమాయకులైన కార్మికుల్ని మోసం చేస్తున్నారని తెలుస్తోందని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ హెచ్చరించారు. ఇప్పటికే మెడికల్ బోర్డు పేరిట అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, నేర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడం జరిగిందన్నారు. ఇటీవల మెడికల్ బోర్డు ప్రక్రియలో దళారులపై సీఐడీ నివేదిక ఇచ్చిన తర్వాత, దీని ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మెడికల్ బోర్డు సహా కంపెనీకి నష్టం కలిగించే పనులు చేస్తున్న ఉద్యోగులు, ఇతరుల సమాచారాన్ని కంపెనీ విజిలెన్స్ విభాగానికి 9491144104 నెంబరులో లేదా విఐజిఏఎస్.సి.సి.ఎల్.మైన్స్.కామ్ మెయిల్కు ఆధారాలతో పంపించాలని సూచించారు. అక్రమార్కులపై కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు వారికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని కూడా ఇవ్వాలని నిర్ణయించామన్నారు.
హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం విజిలెన్స్ శాఖ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు స్థానం లేదని, అక్రమార్కులపై విజిలెన్స్ శాఖ గట్టి నిఘాను ఉంచాలని, కార్మికులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అవినీతిని అరికట్టడంలో సహకరించాలన్నారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో సింగరేణి ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తేలితే వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని, ఇతరులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలు అందజేసి అన్ ఫిట్ అవుతున్న వారికి కంపెనీ ద్వారా లభించే టర్మినల్ బెనిఫిట్స్ను నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనారోగ్య కారణాలతో బాధపడే వారి కోసమే కారుణ్య నియామక ప్రక్రియ ను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సింగరేణిలో ఏటా కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు పనులు జరుగుతున్నాయి, వీటి నాణ్యతపైన కూడా విజిలెన్స్ నిఘాను పెట్టాలని సీఎండీ ఆదేశించారు. కాంట్రాక్టు పనుల్లో నాణ్యత పాటించని పక్షంలో సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

పకడ్బందీగా ఎక్స్ టర్నల్ పరీక్షల నిర్వహణ.. ఫలితాల విడుదల...

సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కంప్యూటర్ ఆధారిత ఉద్యోగ నియామక పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇందులో 272 ఎక్స్ టర్నల్ పోస్టుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టును కూడా విడుదల చేసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే మిగిలిన 327 పోస్టుల ఫలితాలను విడుదల చేయనున్నట్లు చెప్పారు.
సింగరేణి ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఆస్తులు, క్వార్టర్లను పరిరక్షించడం అందరి బాధ్యత అని సీఎండీ ఎన్.బలరామ్ చెప్పారు. దీన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్క ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి ఆస్తులు, క్వార్టర్ల పరిరక్షణకు హైడ్రా తరహా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి జీఎం (విజిలెన్స్) ప్రసాదరావు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.